గురువారం 29 ఆగస్టు 2024

ఈ-పేపర్ తెలుగు డైలీ

# ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/



విలేకరులు కావలెను

RNI NO T/TG/2024/1093

Cell: 7013794396

అతితక్కువ కాలంలో 65వేలకు పైగా రీడర్ల మనసు దోచుకున్న ఇయ్యాల్టి న్యూస్ లోకల్ 2 గ్లోబల్ ... ఈ పేపర్ డైలీ పత్రికలో పని చేయుటకు తెలంగాణ వ్యాప్తంగా విలేకరులు కావలెను. కనీస విద్యార్హత కలిగి జర్నలిజంపై ఆసక్తి, తెలుగులో టైప్ చేయగలవారై ఉండాలి. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలతో పాటు అన్ని మండలాల వారిగా విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత.. ఆసక్తి ఉన్న వారు వెంటనే సంప్రదించండి.

OFFICE ADDRESS
RRR MEDIA, PATELNGAR, AMBARPET, HYD-500013
email id.ramannews9@gmail.com

గురువారం 29 ఆగస్టు 2024





జగన్ ఫొటోల తొలగింపునకు చంద్రబాబు సర్కార్ నిర్ణయం.. ఏపీ కేబినెట్ భేటీలో కీలక నిర్ణయాలు 2లో



తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ.. డిసెంబరు 9న తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరిస్తామని సీఎం రేవంత్ ప్రకటన.. 3లో



వార్నీ.. ఇదేం స్టైల్ అక్కా.. యాక్సిలరేటర్ ఇలా కూడా ఎక్కుతారా...? 3లో



న్యూయార్క్‌లో ప్రధాని మోదీ మెగా ఈవెంట్.. భారీ స్పందన.. 3లో

# రంగనాథ్ సారూ ఒక్కసారి వచ్చి చూడండి మీరూ...



- అంబర్ పేటలో 'మూసీ'వేసేసి కిలో మీటరు పొడవు వంద మీటర్ల వెడల్పులో చదును
- పది ఫీట్లకే పరిమితమైన ప్రధాన కాల్వ
- బఫర్ జోన్.. రూ.కోట్లాది విలువైన ప్రభుత్వ భూమి హాంఫట్
- చిన్న చినుకు పడ్డా మునిగి తేలుతున్న అంబర్ పేట
- నోట్ల కట్టలతో నోళ్లు 'మూసి' వేయించి దర్జాగా బఫర్ జోన్ భూమి కబ్జా
- వంద ఫీట్ల ప్రత్యామ్నాయ రహదారి ఏర్పాటుతో పదింతలు పెరిగిన భూమి విలువ
- ఎన్ కన్వెన్షన్ లెక్కనే...ఎస్వీఆర్ కన్వెన్షన్ నిర్మాణానికి ప్లాన్ రెడీ
- వెంచర్ ఏర్పాటు చేసి ప్లాట్ల విక్రయానికి అందుబాటులో ఆఫీస్
- 'హైడ్రా'...మరి ఎట్ల చూపిస్తారో మీరు తడాఖా



## కబ్జాదారులకు అండగా పెద్ద తలకాయ.. ఎవరంటే?

హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసైట్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్ ఏజెన్సీ..'హైడ్రా' ప్రస్తుతం ఈ పేరు వింటేనే భూ కబ్జాదారుల గుండెల్లో హడ పుట్టిస్తోంది.. కబ్జా కోరల్లో చిక్కు కున్న చెరువులు, కుంటల పరిరక్షణ కోసం రాష్ట్ర సర్కార్ ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన హైడ్రా ప్రస్తుత చర్యలతో రాజదాని హైదరాబాద్ లోని చెరువుల్లో , కుంటల్లో ఆక్రమణలు చేసిన వారి వెన్నులో వణుకు పుడుతోంది..ఈ స్వయం ప్రతిపత్తి సంస్థకు ఏవీ రంగనాథ్ కమిషనర్ కాగా.. ఎఫ్టీఎల్ పరిధిలోని అక్రమ కట్టడాలపై ఉక్కు పాదం మోపుతున్నారు. ప్రభు త్వ భూముల్లో ఆక్రమణలు తొలగించడం, చెరువులను పరిరక్షించడమే తొలి ప్రాధన్యతగా తీసుకున్న అధికారు లు ఇప్పటి వరకు నగరంలోని అనేక భవనాలతో పాటు పలు ప్రాంతాల్లో అక్రమ కట్టడాలను కూల్చి వేస్తున్నారు. తాజా ప్రముఖ సినీ హీరో నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్ సెంటర్ ను నేల మట్టం చేయడం తో హైడ్రా పేరు చర్చనీయాంశంగా మారింది..ఇది హైడ్రా ఇంట్రడక్షన్ కాగా.. మరి మూసీకి కేంద్ర బిందు వుగా మారిన అంబర్ పేటలో కబ్జాదారుల కోరాల్లో చిక్కు కున్న మూసీ గత పాలకుల నిర్లక్ష్యంతో దాదాపు కుదించుకు పోయింది. ఫలితంగా చిన్న పాటు చినుకు పడ్డా అంబర్ పేటలోని లోతట్టు ప్రాంతాలు మునిగి తేలుతున్నాయి.నోట్ల కట్టలతో నోర్లు మూయించి రూ.కొన్నివందల కోట్ల విలువైన బఫర్ జోన్ పరిధిలో ఉన్న ప్రభుత్వ భూమిని వేలాది లారీలతో మట్టి పోసి చదును చేశారు.ఎన్ కన్వెన్సన్ తరహాలో ఇక్కడ ఎస్వీఆర్ కన్వెన్షన్ సెంటర్ నిర్మాణానికి ప్లాన్ కూడా రెడీ చేయడంతో పాటు మిగిలిన స్థలంలో ప్లాట్ల వెంచర్ చేయడానికి అక్కడ ఓ ఆఫీసే ఏర్పాటు చేశారు.అయితే అక్రమ కట్టడాలపై ఉక్కు పాదం మోపుతున్న హైడ్రా అంబర్ పేట లో దాదాపు కను మరుగైన మూసీ పరిరక్షణ కోసం తన తడాఖా ఎలా చూపిస్తోందో వేచి చూడాల్సిందే...పూర్తి వివరాల్లోకి వెళితే......

– ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, ఆగస్టు 28

### అధికారులకు భూమాఫియా సవాల్

ఓ వైపు మూసీ పరిహార ప్రాంతంలో సరికొత్త హంగులు సమకూర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తుంది. ఇందుకోసం ప్రత్యేకంగా గత ప్రభుత్వం మూసి రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి మూసీ సుందరీకరణకు చర్యలు తీసుకోకా..మూసీ సుందరీకరణ కోసం ప్రస్తుత రాష్ట్ర సర్కార్ యుద్ధ ప్రాతిపదికన కార్యాచరణ సిద్ధం చేసింది. ఇప్పటికే దేశ, విదేశాల్లో పర్యటించి పలు నగరాల మధ్య ఉన్న నదుల తీరంలో చేపట్టిన ప్రాజెక్టులను అధికారులతో పాటు సాక్షాత్తు సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా పరిశీలించి వచ్చారు. మూడేండ్ల లో మూసి సుందరీకరణ ప్రాజెక్టును పూర్తి చేయాలన్న లక్ష్యంతో ఉన్నారు. అలాంటి అత్యంత ప్రాధాన్యత కలిగిన మూసీ నది తీర ప్రాంతంలో కబ్జాలు సైతం అదే స్థాయిలో శరవేగంగా కొనసాగుతున్నాయి. రాత్రికి రాత్రి మట్టి పోసి తెల్లారేసరికల్లా చదును చేస్తున్నారు. ఇంత జరిగినా అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కబ్జాలు కాగా మిగిలిందే మూసి తీరం అన్నట్లుగా అధికారులు వ్యవహరిస్తున్నారు.మూసీ తీరంలో 50 మీటర్ల వరకు బఫర్ జోన్ ఉంటుందని చెబుతున్న భూ మాఫియా సవాల్ గా మారడంతో అధికారులు, దాన్ని పరిరక్షించడంలో మాత్రం విఫలమవుతున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.



అంబర్‌పేట టు నాగోల్ 100 ఫీట్ల రహదారితో పెరిగిన భూమి విలువ

### అంబర్ పేటలో పది ఫీట్లకే పరిమితమైన మూసీ దుస్థితి

ప్రస్తుత కాంగ్రెస్ సర్కార్ వందలాది కోట్ల రూపాయల నిధులతో సుందరీకరణ పనులు శరవేగంగా చేపట్టేందుకు చర్యలు చేపట్టింది.అయితే ప్రభుత్వం ఏదైనా భగీరథ యజ్ఞానికి భూమాఫియా సవాల్ తూనే ఉంది. అప్పట్లో పలువురు ప్రజా ప్రతినిధుల కనుసన్నల్లో పని చేసిన మండల రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఈ అవకాశాన్ని వినియోగించుకొని రూ .కోట్ల విలువ చేసే బఫర్ జోన్ పరిధిలో ఉన్న భూములను గుట్టు చప్పుడు కాకుండా దర్జాగా కబ్జా చేశారు.దీంతో ఓ ప్రాంతంలో కేవలం మూసి ప్రాంతం 10 ఫీట్లకే పరిమితమైన దుస్థితి నెలకొంది.

### ప్రత్యామ్నాయ రహదారి ఏర్పాటుతో పది రెట్లు పెరిగిన భూమి విలువ

అంబర్ పేట ఫ్లైఓవర్ నిర్మాణంలో భాగంగా ట్రాఫిక్ కు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అంబర్ పేట మూసారాంబాగ్ చౌరస్తా సమీపంలోని దుర్గానగర్ నుంచి నాగోల్ వరకు 100 ఫీట్ల రహదారి ఏర్పాటు చేశారు. దీంతో ప్రస్తుతం ఆ ప్రాంతంలో మంచి డిమాండ్ ఏర్పడింది. దాదాపు అప్పట్లో ఉన్న భూమి విలువకు ఒక్క సారిగా దాదాపు పది రెట్లు పెరిగిందని రియలిస్టేట్ వ్యాపారులు అంటున్నారు. అంబర్ పేట దుర్గా నగర్ లోని చెత్త డంపింగ్ యార్డ్ ఎదురుగా ఉన్న స్థలాన్ని ఇక్కడ బఫర్ జోన్ లో గడ్డి భూమి పట్టా ఉన్న ఓ కుటుంబం దాదాపు కిలో మీటర్ పొడవు 100 మీటర్ల వెడల్పుతో మూసీ పరివాహక ప్రాంతాన్ని చదును చేశారు. కొన్ని వేలాది లారీలు, ట్రాక్టర్ల తో గుట్టు చప్పుడు కాకుండా ప్రతిరోజు రాత్రి సమయాల్లో మట్టిని తరలించి చదును చేశారు. అయితే అడపా దడపా మట్టి లారీలను మండల రెవెన్యూ అధికారులు నామ మాత్రంగా సీజ్ చేసి వదిలేసేవారు.ఇక మట్టితో మూసి నదిని చదును చేయడం ఒకటైతే మూసి కాలువలో ఉన్న సహజ సిద్దమైన బండరాళ్లను తొలగించేందుకు అక్రమార్కులు ఎలాంటి అనుమతులు లేకుండా రాత్రి సమయాల్లో (బర్మా,జెలిటిన్ స్టిక్స్) బాంబులతో పేల్చి చదును చేశారు. అయితే ఇంత జరిగినా సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోక పోవడంతో పలు విమర్శలకు దారి తీసింది. వంద ఫీట్ల రహదారి అందుబాటులోకి రావడంతో అక్కడ భూముల విలువ పెరగడంతో నిర్మానుశ్యంగా ఉండే ప్రాంతంలో పలు అక్రమ నిర్మాణాల్లో హోటళ్లు సైతం వెలవడంతో అక్కడ భూమి విలువ ఎంత పెరిగిందో అర్థమవుతోంది.



మట్టి ట్రాక్టర్లతో చదును చేస్తూ (ఫైల్)



మట్టి ట్రాక్టర్లతో చదును చేస్తూ (ఫైల్)

### ఎన్ కన్వెన్షన్ తరహాలో ఎస్వీఆర్ కన్వెన్షన్ ఏర్పాటుకు రంగం సిద్ధం

అంబర్ పేటలో గడ్డి పట్టా భూములను చదును చేసిన కబ్జాదారులు ఆ భూముల్లో ప్రముఖ సినీ హీరో నాగార్జున నిర్మించిన ఎన్ కన్వెన్షన్ తరహాలో మోడ్రన్ ఫంక్షన్ హాల్ నిర్మాణానికి రంగం సిద్ధం చేశారు.దానికి పక్కా ప్లాన్ గీయించి ఎస్వీఆర్ కన్వెన్షన్ పేరు కూడా పెట్టారని విశ్వసనీయ సమాచారం. దీంతో పాటు ప్లాట్ల వెంచర్ చేసి వాటి విక్రయానికి ఒక ఆఫీసు ఏర్పాటు చేశారు.

### చిన్న చినుకుకే మునిగి తేలుతున్న అంబర్ పేట

మూసీ ప్రధాన కాలువ దాదాపు మూసుకు పోవడంతో అంబర్ పేటలో ని పలు లోతట్టు ప్రాంతాలు చిన్న చినుకు పడ్డా వరద నీటి అతలాకుతలమై మునిగి తేలుతున్నాయి. చిన్నపాటి వర్షం కురిసినా వరద ముంపు తప్పడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అయితే చెరువులు, కుంటల పరిరక్షణ కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హైడ్రా కమిషనర్ రంగనాథ్ సార్ ఒక్క వచ్చి చూసి ఇక్కడి అక్రమాలపై విచారణ జరిపి వెంటనే అపహరణకు గురైన బపర్ జోన్ లోని ప్రభుత్వ భూమిని తిరిగి స్వాధీనం చేసుకొని మూసీ నదిని పునరుద్ధరించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

రేపు శుకవ్రారం ఎడిషన్‌లో..



గతంలో నిర్మానుష్య ప్రాంతంలో ఇప్పుడు వెలిసిన కమర్షియల్ దుకాణాలు




వెంచర్ ఏర్పాటు కోసం అందుబాటులో ఆఫీసు



లారీలతో మట్టి పోసి పూడ్చివేశారు. ఇక లెవలింగ్ చేయడమే తరువాయి (ఇన్‌సెట్‌లో) మూసీని చదును చేసిన దృశ్యం

ఈ-పేపర్ తెలుగు డైలీ

# ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/



## బడ్జెట్ కేటాయింపులే ఈ నిర్లక్ష్యానికి నిదర్శనం.. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ట్వీట్

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 28: తెలంగాణలో రెండు ప్రభుత్వాలు ప్రజారోగ్యాన్ని నిర్లక్ష్యం చేశాయని, ఈ వైఫల్యం సాధారణ పౌరులను తీవ్రంగా ప్రభావితం చేస్తోందని కేంద్ర బొగ్గు, గణుల శాఖమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. తెలంగాణలో ఆరోగ్యంపై పలు జాతీయ పేపర్లలో వచ్చిన కథనాలను ట్విట్టర్ లో పోస్ట్ చేసిన ఆయన కాంగ్రెస్, బీఆర్ఎస్ లపై విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రజారోగ్యం పట్ల నిర్లక్ష్యం కొనసాగుతోందని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ ప్రజారోగ్య మౌలిక సదుపాయాలను నిరంతరం నిర్లక్ష్యం చేశాయని, ఇందుకు నిదర్శనం ఆరోగ్య రంగానికి వారి బడ్జెట్ కేటాయింపులేనని స్పష్టం చేశారు.



## 5 నెలల తర్వాత

# ఇంటికొచ్చిన కవితక్క

### గ్రాండ్‌గా వెల్ కమ్ చెప్పిన బీఆర్ఎస్ శ్రేణులు..!



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 28: దాదాపు 164 రోజుల తర్వాత హైదరాబాద్‌లో అడుగుపెట్టారు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బెయిల్‌పై విడుదలైన ఆమె బుధవారం ఢిల్లీ నుంచి హైదరాబాద్ వచ్చారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి బయటకు వచ్చిన ఆమెకు బీఆర్ఎస్ శ్రేణులు గ్రాండ్ గా వెల్ కమ్ చెప్పారు. ఎయిర్‌పోర్ట్ నుంచి నేరుగా బంజారాహిల్స్‌లోని ఇంటికి కవిత చేరుకున్నారు. 5 నెలల తర్వాత ఇంటికొచ్చారు కవిత. కవిత రాకతో ఇంటి దగ్గర కోలాహలం నెలకొంది. కవిత ఇంటికి ఇప్పటికే పెద్ద ఎత్తున బంధువులు, సన్నిహితులు చేరుకున్నారు. కవితకు వెల్‌కమ్ చెబుతూ హైదరాబాద్ నగర వ్యాప్తంగా భారీ ఫ్లెక్సీల ఏర్పాటు చేశారు. అయితే హైదరాబాద్ చేరుకున్న కవిత%ా% జై తెలంగాణ జైజై తెలంగాణ అంటూ నినాదాలు చేశారు. న్యాయం గెలిచింది%ా% తన పోరాటం కొనసాగుతుందన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా%ా% ఎప్పటికీ న్యాయమే గెలిచి తీరుతుందన్నారు కవిత.

## స్పెషల్ ఫ్లైట్‌లో హైదరాబాద్‌కు కవిత, కేటీఆర్, హరీశ్ రావు

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 28:సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఢిల్లీ నుంచి హైదరాబాద్ కు తన భర్త అనిల్, సోదరుడు కేటీఆర్, బావ హరీశ్ రావు , బీఆర్ఎస్ నేతలతో కలిసి ప్రత్యేక విమానంలో ఢిల్లీ నుంచి హైదరాబాద్ వచ్చారు.



ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో బెయిల్ పై విడుదలైన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఈ సాయంత్రం ఢిల్లీ నుంచి హైదరాబాద్ చేరుకున్నారు. ప్రత్యేక విమానంలో శంషాబాద్ ఎయిర్ పోర్టుకు వచ్చిన ఆమెకు బీఆర్ఎస్ శ్రేణులు ఘనస్వాగతం పలికాయి. కవిత వెంట ఆమె భర్త అనిల్, సోదరుడు కేటీ రామారావు, హరీశ్ రావు, జోగినపల్లి సంతోష్ కుమార్, ఇతర కుటుంబసభ్యులు, పార్టీ నేతలు ఉన్నారు. కవిత ఎంతో ఉత్సాహంగా ఎయిర్ పోర్టు నుంచి వెలుపలికి రావడం కనిపించింది. దాదాపు ఐదున్నర నెలల తర్వాత కవిత హైదరాబాద్ లో అడుగుపెట్టడంతో గులాబీ శ్రేణుల్లో ఉత్సాహం ఉప్పొంగుతోంది.



## ‘నాన్నా’ అంటూ కవిత భావోద్వేగం..

## బిడ్డా ఎట్లున్నవ్.. పాణం మంచిగున్నదా అంటూ కేసీఆర్

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 28: ఢిల్లీ లిక్కర్ స్కాంలో సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కె.కవిత జైలు నుంచి విడుదలయ్యారు. గత మంగళవారం రాత్రి తీహార్ జైలు వద్దకు వచ్చిన భర్త, పిల్లలు, ఇతర కుటుంబ సభ్యులను కన్నీళ్లతో పలకరించిన కవిత.. కారెక్కిన తర్వాత తన తండ్రి, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఫోన్ చేశారు. ఐదు నెలల తర్వాత తండ్రి గొంతు వినడంతో ‘నాన్నా..’ అంటూ భావోద్వేగానికి గురయ్యారు. కాసేపటి వరకు దు:ఖం నుంచి తేరుకోలేకపోయారు. ‘బిడ్డా ఎట్లున్నవ్.. పాణం మంచిగున్నదా’ అంటూ కేసీఆర్ అడిగినట్లు సన్నిహితవర్గాలు తెలిపాయి. కూతురును ఓదార్చిన కేసీఆర్.. బాధ పడకు ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకో! అంటూ జాగ్రత్తలు చెప్పారట. తండ్రి ఆరోగ్యం గురించి కవిత కూడా ప్రశ్నించినట్లు తెలిసింది.

## తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ

### డిసెంబరు 9న తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరిస్తామని సీఎం రేవంత్ ప్రకటన



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 28: హైదరాబాదులోని రాష్ట్ర సచివాలయ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుకు సీఎం రేవంత్ రెడ్డి నేడు భూమి పూజ చేశారు. ఈ భూమి పూజ కార్యక్రమానికి మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి, పార్టీ నేత కె.కేశవరావు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, భూమి పూజ కార్యక్రమాన్ని భారీ ఎత్తున నిర్వహించాలని భావించామని, కానీ సమయం లేదని తెలిపారు. కొన్ని రోజుల వరకు మంచి ముహూర్తాలు లేకపోవడంతో, ఇవాళ్టి ముహూర్తానికి భూమి పూజ చేశామని వెల్లడించారు. సోనియా గాంధీ వల్లే తెలంగాణ స్వప్నం సాకారమైందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఆశయసిద్ధి ఉంటే ఏదైనా సాధ్యమేనని తెలంగాణ ఉద్యమం చెబుతోందని అన్నారు. ఇచ్చిన మాటను సోనియా నిలబెట్టుకోవడం వల్లే 2014లో తెలంగాణ రాష్ట్రం అవతరించిందని వివరించారు. కానీ, గత సర్కారు పదేళ్ల పాటు తెలంగాణ తల్లి ఊసే లేకుండా వ్యవహరించిందని, తెలంగాణ తల్లిని మరుగునపడేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ తల్లి కంటే స్వప్రయోజనాలకే పెద్దపీట వేసుకున్నారని రేవంత్ రెడ్డి విమర్శించారు. కాగా, తెలంగాణ ఏర్పాటు ప్రక్రియ ప్రారంభమైన డిసెంబరు 9వ తేదీ అంటే తెలంగాణ ప్రజలకు పండుగ రోజు అని, ఆ రోజునే తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరిస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించారు. మిలియన్ మార్చ్ తరహాలో భారీ కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పారు.



## జర్నలిస్టులకు ఇండ్ల జాగలు ఇవ్వండి..

### మంత్రి శ్రీధర్ బాబును కలిసిన జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీ నేతలు

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 28: అర్హులైన జర్నలిస్టులందరికీ వెంటనే ఇళ్ల స్థలాలిచ్చి గత ఎన్నికల్లో ముఖ్యమంత్రి, మంత్రులు జర్నలిస్టులకిచ్చిన హామీని నెరవేర్చాలని పలువురు జర్నలిస్టు నేతలు ప్రభుత్వాన్ని కోరారు. గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటీవ్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య, సొసైటీ కార్యదర్శి బొల్లం శ్రీనివాస్, ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పి. ఆనందం తదితరులు బుధవారం సచివాలయంలో మంత్రి శ్రీధర్ బాబును కలిసి ఈ మేరకు వినతి పత్రం అందించారు. దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య పై మంత్రితో చర్చించారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య రాష్ట్రవ్యాప్తంగా ఉందని, ప్రధానంగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఈ సమస్య జఠిలంగా ఉందని అధ్యక్షుడు మామిడి సోమయ్య మంత్రితో అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పనిచేస్తున్న కొంత మంది జర్నలిస్టులకు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇళ్లస్థలాలు ఇచ్చిందని, ఆ తర్వాత ప్రభుత్వాలు ఇవ్వలేదని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత పదేళ్లు అధికారంలో వున్న టీఆర్ ఎస్, బీఆర్ ఎస్ ప్రభుత్వం జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను పట్టించుకోలేదని అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అయినా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలిచ్చి గత అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వారు మంత్రిని కోరారు. మంత్రిని కలిసిన ప్రతినిధి బృందంలో సొసైటీ ప్రతినిధులు సీతారామచందర్ రావు,సీహెచ్ వీరారెడ్డి, వెంకట్ రెడ్డి, మహిళా జర్నలిస్టులు పి.నాగవాణి, పుష్పలత తదితరులు ఉన్నారు.

## అమ్మ ఆశీర్వాదం తీసుకొని...అన్నకు రాఖీ కట్టి!



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 28:ఐదున్నర నెలల తర్వాత తన ఇంటికి చేరుకున్న కవిత.. కుటుంబ సభ్యులను ఆత్మీయ ఆలింగనం చేసుకుంది. తల్లి శోభమ్మ పాదాలకు నమస్కరించి ఆశీర్వాదం తీసుకుంది. దీంతో కుటుంబ సభ్యులు భావోద్వేగానికి లోనయ్యారు. తర్వాత సోదరుడు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు రాఖీ కట్టింది. బీఆర్ఎస్ పార్టీ నేతల సమక్షంలో అన్నకు బొట్టు పెట్టి రాఖీ కట్టింది. కాళ్లకు దండం పెడుతుండగా కేటీఆర్ కవితక్కను లేపి హద్దుకున్నారు. అనంతరం స్వీట్ తినిపించుకున్నారు. దీనికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి.

## రాసి పెట్టుకో..

## తెలంగాణకు అక్కరకు రానివాళ్ల బొమ్మలను తొలగిస్తాం

### రేవంత్ రెడ్డికి కేటీఆర్ వార్నింగ్

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 28:సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి మండిపడ్డారు. సోనియాగాంధీని దెయ్యం, పిశాచి, బలి దేవత అని అన్న నువ్వా రాజీవ్ గాంధీ మీద ప్రేమ ఒలకబోసేది అని విమర్శించారు. దొడ్డి దారిన పీసీసీ ప్రెసిడెంట్ అయ్యి ఇవాళ రాజీవ్‌గాంధీ మీద నువ్వు ఒలకబోస్తున్న కపట ప్రేమ అసలు రంగు అందరికీ తెలుసని అన్నారు.నీ ఆలోచనల్లో కుసంస్కారం.. నీ మాటలు అష్ట వికారం అని సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ధ్వజమెత్తారు. తెలంగాణ తల్లి కోసం నిర్ణయించిన స్థలంలో కాంగ్రెస్ నాయకుల విగ్రహాలు ఏంటని అడిగితే కారుకూతలు కూస్తావా అని నిలదీశారు. తెలంగాణ ఉద్యమం గుండెల్లో గునపాలు దించిన నీ చేతులతో తెలంగాణ తల్లి విగ్రహం పెట్టినా అది అవమానమే అని విరుచుకుపడ్డారు. గాంధీ విగ్రహం గాడ్సే పెడితే ఎట్లుంటదో అట్లుంటది అని ఎద్దేవా చేశారు. తెలంగాణకు అక్కరకు రాని వాళ్ల బొమ్మలను తొలగిస్తాం అని స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని మళ్లీ చెబుతున్నాం.. రాసి పెట్టుకో అని రేవంత్ రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. తెలంగాణ తల్లిని సమున్నతంగా ప్రతిష్ఠిస్తామని స్పష్టం చేశారు.



## ఈ అక్కకు ఆదర్శ మహిళ ౦౦అవార్డు

### మొగడు మనసు పడ్డాడని..వేరే యువతితో పెళ్లి చేసిన భార్య..

ఇయ్యాల్టి న్యూస్, మహబూబ్ నగర్, ఆగస్టు 28: భర్త వేరే మహిళను చూస్తేనే ఒప్పుకోని మహిళలున్న ఈ రోజుల్లో ఒక మహిళ తన భర్తకు దగ్గరుండి మరో యువతితో పెళ్లి చేసి ఆదర్శంగా నిలిచింది. ఈ అరుదైన ఘటన మహబూబాబాద్ జిల్లాలో జరిగింది. చిన్నగూడురు మండలం ఉగ్గంపల్లికి చెందిన దాసరి సురేష్, సరితలకు కొన్నేళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ఓ కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఈ క్రమంలోనే తన భర్త సురేష్ అతని మేనమామ కుమార్తె సంధ్య ను ఇష్టపడ్డాడు. దీంతో భార్య వారిద్దరికీ బంధువుల సమక్షంలో గుడిలో పెళ్లి చేసింది. దీనిపై ఆ మహిళ మాట్లాడుతూ.. మాకసిక వికలాంగురాలైన సంధ్యను తన భర్తను ఇష్టపడ్డాడని .దీంతో మానవతా దృక్పథంతో వారిద్దరికీ పెళ్లి చేశానని, మానసిక వికలాంగురాలైన ఆమెను జాగ్రత్తగా చూసుకునేందుకే పెళ్లి చేసి తన ఇంటికి తెచ్చుకుంటున్నానని ఆ మహిళ వెల్లడించింది. ఈ వార్త విన్న పలువురు నెటిజన్ల స్పందిస్తూ.... ఓ మానసిక వికరాంగురాలైన యువతికి తన భర్త తో పెళ్లి చేసి ఇంట్లోకి స్వాగతించని ఈ అక్కకు నిజంగా ఆదర్శ మహిళ అవార్డు ఇవ్వాల్సిందేనని అంటున్నారు.





హైదరాబాద్, రాజన్న సిరిసిల్ల, మహబూబ్ నగర్, జనరల్

ఈ-పేపర్ తెలుగు డైలీ

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

గురువారం 29 ఆగస్టు 2024



## కోర్టు సమస్యలు తీర్చాలని మంత్రి పొన్నంకు వినతి పత్రం అందజేత



ఇయ్యాల్టి న్యూస్, వేములవాడ, ఆగస్టు 28: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శనానికి వచ్చిన మంత్రి పోన్నం ప్రభాకర్ ను వేములవాడ బార్ అసోసియేషన్ సభ్యులు కలిసారు.కోర్టు లో నెలకొన్న పలు సమస్యలు తీర్చాలని మంత్రికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అస్సోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం, సీనియర్ న్యాయవాదులు నాగుల సత్యనారాయణ , నేరెళ్ల తిరుమల్ గౌడ్ , కార్యదర్శి ఆవుదూత రజినీకాంత్, కే. విద్యాసాగర్ రావు, గడ్డం సత్యనారాయణ రెడ్డి, బోడ్డు ప్రశాంత్ కుమార్ ,నాగుల సంపత్ కుమార్ ,పంపరి శంకర్ తదితరులు ఉన్నారు.

## తెలంగాణకు విషజ్వరమెచ్చింది..



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 28: తెలంగాణకు జ్వరమొచ్చింది. డెంగ్యూ, మలేరియా, చికున్ గున్యాతో పాటు విష జ్వరాలు విజృంభించడంతో సర్కారీ, ప్రైవేట్ ఆస్పత్రులు పేషెంట్లతో కిక్కిరిసిపోయాయి. గవర్నమెంట్ ఆస్పత్రుల్లో బెడ్స్ దొరకడం లేదు. ఒకే మంచంపై ఇద్దరు రోగులకు చికిత్స అందిస్తున్న సీన్స్ కనపిస్తున్నాయి. జనవరి నుంచి ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 5 వేల 372 డెంగ్యూ కేసులు నమోదయ్యాయి. అత్యధికంగా హైదరాబాద్‌లో 1852 మందికి డెంగ్యూ సోకింది. సూర్యాపేటలో 471, మేడ్చల్‌లో 426, ఖమ్మంలో 375, నల్గొండలో 315 మంది డెంగ్యూ బారిన పడ్డారు. ఇది అధికారిక లెక్క. మరి.. రిజిస్టర్లకెక్కని జ్వరాలను ఊహించడమే కష్టం. జిల్లాల్లో విషజ్వరాల వ్యాప్తి మరీ ఆందోళనకరంగా ఉంది.నిజామాబాద్ జిల్లాలో 350కి పైగా డెంగ్యూ కేసులు నమోదయ్యాయి. ఎనిమిది వేలకు పైగా జ్వరపీడితులు క్యూ కట్టడంతో.. ప్రభుత్వ ఆస్పత్రులు కిటకిటలాడుతున్నాయి. అటు.. కరీంనగర్‌జిల్లానూ వేధిస్తున్నాయి వైరల్ ఫీవర్స్. 20రోజుల్లో కరీంనగర్ పెద్దాస్పత్రిలో 200 మంది డెంగ్యూ పేషెంట్స్ అడ్మిటయ్యారు. అటు.. జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలన్నీ జ్వరాలతో మంచం పట్టేశాయి. జ్వరం తగ్గినా కోలువడానికి సమయం పడుతోందంటున్నారు వైద్యులు. వైరల్ ఫీవర్స్‌కి.. పరిశుభ్రత లేకపోవడం ప్రధాన కారణంగా చెబుతున్నారు డాక్టర్లు. ఇరుకు ఇళ్లలో నివాసం ఉండడం, సరైన ఆరోగ్య నియమాలు పాటించకపోవడం వల్ల ఇన్ఫెక్షన్స్ వ్యాపిస్తున్నట్టు గ్రహించారు. అటు.. వైరల్ ఫీవర్స్‌కి కొత్త రకం వైరస్సే కారణం అనేది మరో వెర్షన్. ప్రపంచంలో ప్రమాదకరస్థాయిలో ఉన్న జబ్బుల్లో మొదటిది డెంగ్యూ. ఈ విషయాన్ని వరల్డ్ హెల్త్ ఆర్గనేజేషనే తేల్చి చెప్పింది. కనుక.. జాగ్రత్తలు తీసుకోక తప్పదని హెచ్చరిస్తున్నారు వైద్యులు.

## జగన్ ఫొటోల తొలగింపునకు చంద్రబాబు సర్కార్ నిర్ణయం..

### ఏపీ కేబినెట్ భేటీలో కీలక నిర్ణయాలు



ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, ఆగస్టు 28: వైసీపీ ప్రభుత్వ హయాంలో తీసుకొచ్చిన రివర్స్ టెండరింగ్ విధానాన్ని ఏపీ కేబినెట్ రద్దు చేసింది. పాత విధానంలోనే టెండర్లు పిలిచే ప్రతిపాదనకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఏపీ సచివాలయంలో బుధవారం సీఎం చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. పట్టాదారు పాసు పుస్తకాలపై మాజీ సీఎం జగన్ ఫొటో తొలగించి.. ప్రభుత్వ చిహ్నంతో కొత్తగా 21.86 లక్షల పాస్ పుస్తకాలను ఇచ్చేందుకు కేబినెట్ నిర్ణయించింది. అలాగే గత ప్రభుత్వం 77 లక్షల సర్వేరాళ్లపై ముద్రించిన జగన్ బొమ్మలను చెరిపివేసి వినియోగించుకునేందుకు కూడా ఆమోదం తెలిపింది. రాష్ట్ర మున్సిపల్ శాఖలో 269 సూపర్ న్యూమరీ పోస్టుల భర్తీకి ఏపీ కేబినెట్ పచ్చజెండా ఊపింది. అలాగే రాష్ట్రంలో కొత్తగా 2774 రేషన్ షాపుల ఏర్పాటు చేయాలని కేబినెట్ నిర్ణయించింది. కొత్తగా ఏర్పాటు చేసే రేషన్ షాపుల్లో ఈపీవోఎస్ మెషిన్లు ఏర్పాటు చేయాలని భావించింది. మెషిన్ల కొనుగోలుకు రూ.11.51 కోట్ల నిధులు అవసరమవుతాయని అంచనా వేసింది. కొత్త మద్యం పాలసీని తీసుకొచ్చే అంశాపైనా కేబినెట్ ముందుకు ప్రతిపాదనలు సెబ్‌ను రద్దు చేసి ఎక్సైజ్ శాఖ పునర్వ్యవస్థీకరణ చేయాలని నిర్ణయించింది. ఉచిత ఇసుక విధానాన్ని సులభతరం చేసేందుకు తీసుకునే నిర్ణయాలపైనా కేబినెట్‌లో చర్చించారు. 22 ఏ భూముల వివాదంపై రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని నిర్ణయించింది. అలాగే వివాదాస్పద భూముల రిజిస్ట్రేషన్ల నిలిపివేతకు ఆమోదం తెలిపింది.

### జంటలు బీ అలెర్ట్..

## ఓయో రూమ్ లో హిడెన్ కెమెరాలు...హైదరాబాద్ లో యజమాని నిర్వాకం




ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 28, ఓయో రూమ్ లో హిడెన్ కెమెరా పెట్టి కస్టమర్లను బ్లాక్ మెయిల్ చేస్తున్న ఓ యజమాని నిర్వాకం తాజాగా బట్టబయలైంది. హైదరాబాద్ లో ఓ జంట ఫిర్యాదు చేయడంతో పోలీసులు సదరు యజమానిని అరెస్టు చేశారు. విచారణలో ఈ తంతు చాలాకాలంగా చేస్తున్నానని, చాలామందిని ఇలాగే బ్లాక్ మెయిల్ చేశానని ఒప్పుకున్నాడు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. శంషాబాద్ లోని సితా గ్రాండ్ హోటల్ లో ఈ దారుణం చోటుచేసుకుంది. హోటల్ నిర్వాహకుడు ఓయోతో ఒప్పందం కుదుర్చుకుని జంటలకు గదులు అద్దెకు ఇస్తున్నాడు. ఈ క్రమంలోనే తన హోటల్ లోని గదులలో రహస్యంగా కెమెరాలు ఏర్పాటు చేశాడు. ఆ గదిలో దిగిన వారు సన్నిహితంగా గడిపినదంతా ఆ కెమెరాల ద్వారా రికార్డు చేశాడు. ఆపై ఆ వీడియోలు చూపిస్తూ జంటలను బెదిరించేవాడు. ఎంతోకొంత డబ్బు ఇస్తే వీడియోను డిలీట్ చేస్తానని, లేదంటే సోషల్ మీడియాలో అప్ లోడ్ చేస్తానని చెప్పి డబ్బు గుంజేవాడు.ఈ బెదిరింపులతో భయాందోళనలకు గురైన చాలామంది కస్టమర్లు డబ్బులు చెల్లించారు. తాజాగా ఓ యువ జంటను కూడా ఇలాగే బెదిరించే ప్రయత్నం చేయగా.. వారు ఎదురుతిరిగి పోలీసులను ఆశ్రయించారు. వారి ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు.. సితా గ్రాండ్ హోటల్ లో సోదాలు చేపట్టి హిడెన్ కెమెరాలను గుర్తించారు. దీంతో నిందితుడిని అరెస్టు చేసి రెండు ఫోన్లు, సీసీ కెమెరాలు స్వాధీనం చేసుకున్నారు.

## జర్నలిస్ట్ దత్తాత్రి సేవలు మరవలేనివి: మాజీ మంత్రి తలసాని




ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 28: దాదాపు మూడు దశాబ్దాలు పాటు ఈనాడు పత్రికలో జర్నలిస్టుగా పనిచేసి, నిజాయితీకి మారుపేరుగా నిలిచి, మీడియా రంగానికి దత్తాత్రి అందించిన సేవలు మరవలేనివని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బుధవారం సీనియర్ జర్నలిస్ట్ బిట్ల దత్తాత్రి ప్రథమ వర్ధంతి కార్యక్రమం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన తలసాని .... దత్తాత్రి చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించారు. జర్నలిజంలో నిజాయితీగా పనిచేసిన దత్తాత్రి అందరికీ ఆదర్శనీయుడని పేర్కొన్నారు. టిఆర్ఎస్ నేత ఎం ఎన్ శ్రీనివాసరావు, సీనియర్ పాత్రికేయులు గడ్డం నరసింహారావు, హైదరాబాద్ ప్రెస్ క్లబ్ సోమాజిగూడ అధ్యక్షులు వేణుగోపాల్ నాయుడు, సంయుక్త కార్యదర్శి చిలుకూరి హరిప్రసాద్, కోశాధికారి రాజేష్, హెచ్ యూ జె నగర అధ్యక్షుడు శంకర్, మారుతి సాగర్, అబ్బయ్య గౌడ్, చారి, బొల్లం శ్రీనివాస్, వీరారెడ్డి, శ్యాంసుందర్ తదితర జర్నలిస్టులు పాల్గొని దత్తాత్రి సతీమణి నిర్మల కూతుళ్లు శ్రావణి, హరిణి ఇతర కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చూడాలి: ఈస్ట్ జోన్ డీసీపీ బాలస్వామి




ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 28: శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా గణేష్ నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా జరిగేలా పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టాలని ఈస్ట్ జోన్ డీసీపీ బాలస్వామి కోరారు. బుధవారం అంబర్ పేట మహారాణా ప్రతాప్ ఫంక్షన్ హాల్లో ట్రాఫిక్ జోనల్ కమిషనర్ రవికిరణ్, డీఎంసీ మారుతి దివాకర్, తో పాటు జీహెచ్ఎంసీ పలు విభాగాల అధికారులు, ట్రాన్స్కో, అగ్నిమాపక శాఖల అధికారులతో కలసి ఆయన గణేష్ ఉత్సవాలపై పై సన్నాహక సమావేశం నిర్వహించారు.అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి ఉత్సవాలు శాంతియుతంగా ముగిసేలా సహకరించాలని ఆయన కోరారు. దీంతో పాటు అంబర్ పేట ఫ్లైఓవర్ నిర్మాణంలో ఉన్నందున ఆ ఫ్లైఓవర్ వర్క్ ను సమీక్షించి శోభాయాత్రకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా రోడ్డు మరమ్మత్తులు చేయాలని ఆయన సంబంధిత అధికారులను కోరారు.

### సోనియాకు కూడా బెయిల్ వచ్చింది..

## అంటే బీజేపీతో కాంగ్రెస్‌కు పొత్తు ఉన్నట్లేనా? కేటీఆర్ కౌంటర్



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 28: బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అవుతున్నందుకే ఎమ్మెల్సీ కవితకు బెయిల్ ఇచ్చారని కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ఆరోపణలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. బీఆర్ఎస్‌పై విమర్శలు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు ముందు ఈ విషయాలను తమ దృష్టిలో పెట్టుకోవాలని సూచించారు.

ఈడీ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఇద్దరూ కూడా 2015 డిసెంబర్‌లో బెయిల్ పొందారని, ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల సమయంలో ఇండియా కూటమిలో ఆమ్ ఆద్మీ పార్టీ చేరిందని దీంతో ఆ పార్టీ నాయకుడు మనీశ్ సిసోడియా వారం కిందట బెయిల్‌కొచ్చారా అని కేటీఆర్ ప్రశ్నించారు. .సీఎం రేవంత్ రెడ్డి కూడా ఓటుకు నోటు కేసులో 2015 నుంచి బెయిల్ మీదే తిరుగుతురని ఇవన్నీ కూడా కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచే జరిగాయని కేటీఆర్ అన్నారు. పై అంశాలను దృష్టిలో పెట్టుకుని బీజేపీ, కాంగ్రెస్ రెండు పార్టీలు కూడా పార్టనర్స్ అని అనుకోవచ్చా? అని కేటీఈర్ ట్విట్టర్ వేదికగా ప్రశ్నించారు.

## తెలంగాణలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవ నిర్వహణ

### స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కె.శివసేనారెడ్డి




ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 28: దేశంలో ఎక్కడా నిర్వహించినంత వైభవంగా జాతీయ క్రీడా దినోత్సవాన్ని తెలంగాణలో నిర్వహించుకోబోతున్నామని స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కే శివసేనారెడ్డి తెలిపారు. బుధవారం ఎల్బీ స్టేడియంలో ఫిఫా ఇంటర్ కాంటినెంటల్ ఫుట్ బాల్ 2024 పోస్టర్, బ్రోచర్ ను రాష్ట్ర ప్రభుత్వ క్రీడల సలహాదారులు ఏపీ జితేందర్ రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..శుకవారం 29న జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్రంలో పలు క్రీడా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. నేడు గచ్చిబౌలి స్టేడియంలో జాతీయ క్రీడా దినోత్సవ నిర్వహణ ఘనంగా జరుగుతుందని 33 జిల్లా కేంద్రాల్లో జిల్లా క్రీడ యువజన శాఖ ఆధ్వర్యంలో ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవం వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఏపీ జితేందర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఫుట్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ జి. పి. ఫాల్గుణ, డిప్యూటీ డైరెక్టర్లు అనురాధ, చంద్రారెడ్డి, రవీందర్ శ్రీలత, సూర్యలత, సుజాత, ఇంజనీర్ అశోక్ కుమార్ స్పోర్ట్స్ అథారిటీ సిబ్బంది, కోచ్ లు తదితరులు పాల్గొన్నారు.

### వేములవాడ రాజన్నసేవలో

## మంత్రి పొన్నం ప్రభాకర్



ఇయ్యాల్టి న్యూస్ ,వేములవాడ, ఆగస్టు 28: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బుధవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రికి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్, ఆలయ ఈఓ వినోద్ రెడ్డి తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు తీర్చుకున్నారు.అనంతరం అర్చకులు అద్దాల మండపంలో మంత్రి, విప్, కలెక్టర్, ఎస్పీకి ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..రాష్ట్రంలో అత్యధికంగా భక్తులు వచ్చేది వేములవాడకేనని వేద పండితులు, శృంగేరి పీఠా ధిపతులతో చర్చించి త్వరలోనే ఆలయ అభివృద్ధికి పునాదులు వేస్తామని తెలిపారు.

## ములుగు జిల్లాలో ఓ గ్రామాన్ని దత్తత తీసుకుంటా :గవర్నర్ జిష్ణుదేవ్




ఇయ్యాల్టి న్యూస్, ములుగు, ఆగస్టు 28: ములుగు జిల్లాలో ఒక గ్రామాన్ని త్వరలోనే దత్తత తీసు కుంటానని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పర్యటనలో భాగంగా మంగళవారం సాయంత్రం గోవిందరావుపేట మండలం బుస్సాపురం గ్రామంలోని పర్యాటక ప్రాంతమైన లక్నవరానికి చేరుకొని ఆయన బస చేశారు. బుధవారం ఉదయం బ్రేక్‌ఫాస్ట్ అనంతరం మంత్రి సీతక్క, ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశంతో కలిసి సరస్సులో గవర్నర్ స్పీడ్ బోటు షికారు చేస్తూ లక్నవరం అందాలను తిలకించారు. తాను ఒక గ్రామాన్ని దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తానని గవర్నర్ వెల్లడించారు. అనంతరం సీతక్క మాట్లా డుతూ జిల్లాలో ఓ గ్రామాన్ని దత్తత తీసుకుంటామని గవర్నర్ హామీ ఇవ్వడం చాలా అభినంద నీయ మని అన్నారు. గవర్నర్ పర్యటనకు సహకరించిన కలెక్టర్, పోలీసులు, ప్రజలకు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/
గురువారం 29 ఆగస్టు 2024
04

# మార్కెట్లలో ఒడిదుడుకులు... ఫ్లాట్ గా ముగిసిన స్టాక్ మార్కెట్ సూచీలు

ఇయ్యాల్టి న్యూస్, బిజినెస్, ఆగస్టు 28: భారత స్టాక్ మార్కెట్ సూచీలు బుధవారం ఫ్లాట్ గా ముగిశాయి. మార్కెట్లలో ఒడిదుడుకుల ప్రభావం సెన్సెక్స్, నిఫ్టీపై పడింది. సెన్సెక్స్ 73 పాయింట్ల వృద్ధితో 81,785 వద్ద ముగియగా... నిఫ్టీ 34 పాయింట్ల స్వల్ప లాభంతో 25,052 వద్ద స్థిరపడింది. బుధవారం ర్యాలీలో నిఫ్టీ ఓ దశలో జీవనకాల గరిష్ఠం 25,129 పాయింట్లను తాకింది. ట్రేడింగ్ లో ఐటీ, ఫార్మా, హెల్త్ కేర్ రంగాల షేర్లు లాభాలు అందుకోగా.... ప్రభుత్వ రంగ బ్యాంకులు, ఎనర్జీ, ఎఫ్ఎంసీజీ షేర్లు నష్టాలు మూటగట్టుకున్నాయి. విప్రో, భారతి ఎయిర్ టెల్, ఇండస్ ఇండ్ బ్యాంక్, ఇన్ఫోసిస్, సన్ ఫార్మా, మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్, జేఎస్ డబ్ల్యూ స్టీల్, హెచ్ సీఎల్ టెక్ లాభాల బాటలో పయనించాయి. ఏషియన్ పెయింట్స్, మారుతి సుజుకి, నెస్లే, యాక్సిస్ బ్యాంక్, అల్ట్రాటెక్ సిమెంట్, ఎస్ బీఐ, కోటక్ మహీంద్రా బ్యాంక్ నష్టాలు చవిచూశాయి.




## అయ్యో దేవుడా..

# సరదాగా చేపలు పడుదామని వాగు వద్దకు వెళ్లి.. ముగ్గురు అన్నదమ్ములు మృతి

ఇయ్యాల్టి న్యూస్, క్రైం, ఆగస్టు 28:ఒకే కుటుంబం.. ముగ్గురూ అన్నదమ్ములు.. ఎంతో సంతోషంగా సరదాగా ఉండేవారు.. ఈ క్రమంలోనే.. ఊరికొచ్చిన వారు సరదాగా చేపల వేట కోసం వాగుకు వెళ్లారు.. చీరతో చేపలు పట్టడం ప్రారంభించారు.. ప్రమాదవశాత్తూ వాగులో పడి ముగ్గురూ గల్లంతయ్యారు.. విగతజీవులుగా చూసి తల్లిదండ్రులు, వారిని కట్టుకున్న వారు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. చేపల వేట కోసం వెళ్లి ముగ్గురు అన్నదమ్ములు ప్రాణాలు కోల్పోయిన ఘటన తెలంగాణలోని ఆదిలాబాద్ జిల్లాలో చోటుచేసుకుంది. ఆదిలాబాద్ రూరల్ పోలీసులు, కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మహారాష్ట్ర నాందేడ్‌లోని నవీ ఆబాదీకి చెందిన నాగుల్‌వాడ్ రాజు, మీనా బతుకుదెరువు కోసం తాంసి మండలం బండల్ నాగపూర్ గ్రామానికి వారం క్రితం



వలసవచ్చారు. ఈ దంపతులకు ముగ్గురు కుమారులు విజయ్ (28), ఆకాష్ (26), అక్షయ్ (22) ఉన్నారు.. వీరందరికీ పెళ్లైంది.. హైదరాబాద్‌లో పని చేసుకుంటూ జీవిస్తున్నారు. విజయ్ లారీ డ్రైవర్‌గా పని చేస్తుండగా.. మిగిలిన ఇద్దరూ కూలి పని చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నారు.అయితే.. శ్రీకృష్ణాష్టమి పండగ నేపథ్యంలో బండల్ నాగపూర్‌లోని తల్లిదండ్రుల వద్దకు వచ్చారు. ఈ క్రమంలోనే.. మంగళవారం మధ్యాహ్నం సరదాగా పొచ్చర వాగులో చేపలు పట్టడానికి బయలుదేరారు.. తమ బంధువైన కాంబ్లే శ్రీనివాస్‌తో కలిసి వాగు దగ్గరకు వెళ్లారు. అయితే.. చీరతో చేపలు పడుతుండగా.. అకస్మాత్తుగా ముగ్గురూ వాగులో పడి పోయారు. విజయ్, ఆకాష్, అక్షయ్ వరదలో గల్లంతయ్యారు.. స్థానికుల ద్వారా సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని గాలింపు చర్యలు చేపట్టారు..మొదట విజయ్ మృతదేహం లభించగా.. ఆ తర్వాత అక్షయ్, అకాశ్‌ల మృతదేహాలు లభించాయి. వీరిలో విజయ్, అక్షయ్‌లకు రెండేళ్ల క్రితం వివాహం కాగా.. ఆకాశ్‌కు నాలుగు నెలల కిందట వివాహమైందని పోలీసులు తెలిపారు. అయితే.. ముగ్గురు కుమారులూ ఒకేసారి మృతిచెందడంతో తల్లితండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

# నదిలోకి 50 ఆవులను తోసేసి పాపాత్ముల సునకానందం....... పాపం 20 ఆవులు మృతి..!

ఇయ్యాల్టి న్యూస్, క్రైం, ఆగస్టు 28: ఉధృతంగా ప్రవహిస్తోన్న నదిలో మూగజీవాలను తోసి కొంతమంది పాపాత్ములు సునకానందం పొందారు. దాదాపు 50 ఆవులను నదిలోకి ఉద్దేశ పూర్వకంగా తోసేశారు. వీటిల్లో 20 ఆవులు మృత్యువాత పడ్డాయి. ఈ దారుణ ఘటన మధ్యప్రదేశ్‌లో నాగోడ్ పోలీస్ స్టేషన్ పరిధిలో గత మంగళవారం చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మధ్యప్రదేశ్‌లోని సత్నా జిల్లాలో బామ్‌హోర్ సమీపంలోని రైల్వే బ్రిడ్జి కింద ఉన్న సత్నా నదిలోకి నలుగురు ఆకతాయిలు మంగళవారం సాయంత్రం దాదాపు 50 ఆవులను తోలారు.



ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. బామ్‌హోర్ సమీపంలోని రైల్వే బ్రిడ్జి కింద నుంచి ఆవులను సాత్నా నదిలోకి తరమడం వీడియోలో కనిపిస్తుంది. బెటా బగ్రి, రవి బగ్రి, రామ్‌పాల్ చౌదరీ, రాజ్లు చౌదరీ అనే నలుగురు నిందితులుగా గుర్తించారు. అనంతరం వారిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు నాగోడ్ పోలీస్ స్టేషన్ ఇన్‌ఛార్జ్ అశోక్ పాండే తెలిపారు. ఈ విషయం సోషల్ మీడియా ద్వారా మా దృష్టికి వచ్చిన వెంటనే, నాగోడ్ పోలీస్ స్టేషన్‌లో వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశాం.నిందితులపై తదుపరి చర్యలు తీసుకుంటామని ఎస్పీ సత్నా ఎక్స్ పోస్ట్‌లో తెలిపారు.

# వార్నీ.. ఇదేం స్టైల్ అక్కా.. యాక్సిలరేటర్ ఇలా కూడా ఎక్కుతారా...?

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 28ప్రతి రోజూ సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ వేదికగా అనేకరకల వీడియోలు వైరల్ అవుతున్నాయి. ఇవి చూడటానికి చాలా షాకింగ్, ఫన్నీగా ఉంటాయి. కొన్ని వీడియోలు ఆలోచింపజేసేవిగా ఉంటే, మరికొన్ని వీడియోలు ఆశ్చర్యపోయేలా ఉంటాయి. ఇక కొందరు వ్యక్తులు చేసే సరదా పనులు మనల్ని పొట్ట చెక్కలయ్యేలా నవ్విస్తాయి. ఈ క్రమంలోనే తాజాగా ఇద్దరు మహిళలకు సంబంధించిన వీడియో చాలా క్రేజీగా కనిపించింది. రైల్వే స్టేషన్‌లో ఇద్దరు మహిళలు యాక్సిలరేటర్‌పై వెళ్లేందుకు ఎలా కష్టపడుతున్నారో చూసి ప్రతి ఒక్కరూ నవ్వుకుంటున్నారు. యాక్సిలరేటర్ ఎక్కేందుకు వాళ్ల స్టైల్ చాలా డిఫరెంట్‌గా ఉంది. కానీ రిస్క్‌తో కూడుకున్నది. పూర్తి వివరాల్లోకి వెళితే ఒక రైల్వే స్టేషన్‌లో యాక్సిలరేటర్ ఎక్కేందుకు ఇద్దరు మహిళలు చాలా భయపడిపోయారు. ఆ భయం కారణంగా వారు పైకి వెళ్లేందుకు వెరైటీగా ట్రై చేశారు. యాక్సిలరేటర్ మెట్లపై కూర్చుని రెండు చేతులను కిందపెట్టి పైకి వెళ్లారు.. నాలుగు కాళ్లతో నడిచే జంతువులా వారు పైకి వెళ్లటం అక్కడి సీసీ కెమెరాలో



రికార్డైంది. కాగా, వీడియో సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్‌గా మారింది. ఈ వీడియోను ఇప్పటివరకు 7 లక్షలకు పైగా వీక్షించారు. అయితే ఈ ఘటన ఏ రైల్వే స్టేషన్‌లో జరిగిందో మాత్రం తెలియరాలేదు. వైరల్ అవుతున్న వీడియోపై జనాలు పెద్ద ఎత్తున స్పందించారు. ఈ మహిళల వీడియోపై నెటిజన్లు భిన్నమైన కామెంట్స్ చేస్తున్నారు. ఒక వ్యక్తి తన చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఇలా వ్రాశాడు %-% చిన్నప్పుడు మాల్‌కి మొదటిసారి వెళ్ళడం నాకు గుర్తుంది. అది నాకు కొత్త అనుభవం. మా తల్లిదండ్రులు, సోదరి యాక్సిలరేటర్‌పై అడుగు పెట్టినప్పుడు, నా వెన్నులో వణుకు వచ్చింది. నా తమ్ముడు వెనక్కి తిరిగి వచ్చి నన్ను తనతో తీసుకెళ్ళాడు. యాక్సిలరేటర్‌కు భయపడే ప్రతి ఒక్కరూ తమ అనుభవాలను ఇక్కడ షేర్ చేసుకుంటున్నారు.

# మారిన మ్యారేజ్ ట్రెండ్.. రాకెట్‌బాంబుపై వధూవరులు ఊరేగింపు..చూస్తే ఫిదా అవ్వాల్సిందే!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 28: పెళ్లి అనేది ప్రతి ఒక్కరి జీవితంలో సంతోషకరమైన సందర్భం. కానీ, పెళ్లి అనంతరం జరిగే వధువు వీడ్కోలు సమయం మాత్రం అందరినీ కంటతడిపెట్టిస్తుంది. వరుడి కుటుంబంతో సహా ప్రతి ఒక్కరూ అమ్మాయి అప్పగింతల వేళ కన్నీళ్లు పెట్టుకుంటారు. వధువు తల్లిదండ్రులు, అన్నదమ్ములు, అక్కాచెల్లెల్లు, బంధుమిత్రులు సహా అందరూ బరువెక్కిన హృదయంతో వధువును అత్తవారింటి సాగనంపుతారు. వధువు కూడా ఏడుస్తూ తన పుట్టింటిని వదిలి మెట్టినింటికి వెళ్తుంది. అలాంటిది ఈరోజుల్లో పెళ్లికి సంబంధించిన ప్రతి క్షణాన్ని కెమెరాలో బంధించుకునే అద్భుత అవకాశం ఉంది. గత కొన్నేళ్లుగా ప్రీ అండ్ పోస్ట్ వెడ్డింగ్ ఫోటోషూట్‌లు ట్రెండ్‌లో ఉన్నాయి. పెళ్లి అంటే ఈ రెండు షూట్లూ తప్పనిసరిగా మారింది. ఈ క్రమంలోనే తాజాగా ఓ వధువు వీడ్కోలు పలికిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇది నిజమైన వివాహమా లేక రీల్స్ కోసం చేసిన వివాహమా అనేది తెలియరాలేదు. కానీ, ఈ వీడియో చూసిన నెటిజన్లు మాత్రం నవ్వు ఆపుకోలేకపోతున్నారు. పెళ్లికూతురును ఇలా పంపిస్తారనే విషయం



మాకు తెలియదని సోషల్ మీడియా వినియోగదారులు వ్యాఖ్యానిస్తున్నారు.వైరల్ వీడియో ప్రారంభంలో ఒక చిన్న గ్రామం కనిపిస్తుంది. అక్కడ ఒక పెళ్లి వేడుక జరిగినట్టుగా తెలుస్తుంది. పెళ్లి అనంతరం ఊరేగింపుగా తల్లిదండ్రులు తమ కుమార్తెకు ఏడుస్తూ వీడ్కోలు పలుకుతున్నారు. వరుడు వారి ముందు ఉంచిన ఒక పెద్ద రాకెట్ బాంబు మీద కూర్చుని ఉన్నాడు. తల్లిదండ్రులు ఏడుస్తున్న వధువును వరుడి వద్దకు తీసుకువచ్చారు. అప్పుడు వధువు కూడా వరుడి వెనుక రాకెట్ మీద కూర్చుంటుంది. ఆ తరువాత ఓ వ్యక్తి వెనుక నుంచి వచ్చి ఆ రాకెట్‌కు నిప్పు పెట్టాడు. దీంతో చూస్తుండగానే రాకెట్ గాల్లోకి లేస్తుంది. వధూవరులు రాకెట్‌లో ఎగిరిపోతున్నారు.

# న్యూయార్క్‌లో ప్రధాని మోదీ మెగా ఈవెంట్.. భారీ స్పందన

ఇయ్యాల్టి న్యూస్,వెబ్ డెస్క్, ఆగస్టు 28: ప్రధాన మంత్రి నరేంద్ర మోడీదీ ప్రపంచవ్యాప్తంగా ఎంతో ఆదరణ లభిస్తుంది. అమెరికాలో సెప్టెంబర్ 22వ తేదీన 'మోడీ %ఒ% యూఎస్ ప్రోగ్రెస్ టు గెదర్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. దీనికి నసావు వెటరన్స్ మెమోరియల్ కొలీజియం వేదికగా మారింది. అయితే, ఈవెంట్‌కు అనూహ్య స్పందన



వస్తుంది. దీని కోసం ఇప్పటికే 24 వేల మంది ప్రవాస భారతీయులు తమ పేర్లు రిజిస్టర్ చేసుకున్నట్లుగా ఇండో- అమెరికన్ కమ్యూనిటీ ఆఫ్ యూఎస్ఏ పేర్కొనింది. ఈ వేదిక సామర్థ్యం 15 వేలు మాత్రమే ఉంది.. భారీ సంఖ్యలో రిజిస్ట్రేషన్ చేసుకోవడంతో మరిన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లుగా వెల్లడించారు. ఈ కార్యక్రమానికి 42 రాష్ట్రాల నుంచి భారతీయ అమెరికన్లు పెద్ద ఎత్తున హాజరవుతారని అంచనా వేస్తున్నారు. ఇక, 'అనుకున్న దానికంటే ఎక్కువ మంది ఈ కార్యక్రమానికి రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. వారందరికీ సీటింగ్ ఏర్పాట్లు చేయాల్సిన పరిస్థితి ఏర్పాడింది. ఈవెంట్లో భారత-అమెరికన్ కమ్యూనిటీకి ఎంతో ముఖ్యమైంది. దీనిని సక్సె ఫుల్ గా నిర్వహించడానికి కావాల్సిన ఏర్పాట్లు చేస్తున్నామని నిర్వాహకులు తెలియజేశారు. ఇందులో నరేంద్ర మోడీ ప్రసంగంతో పాటు వివిధ భారతీయ-అమెరికన్ల సాంస్కృతిక ప్రదర్శనలు ఉంటాయని చెప్పారు. మరోవైపు ఐరాస జారీ చేసిన తాత్కాలిక స్పీకర్ల జాబితా ప్రకారం సెప్టెంబర్ 26వ తేదీన ఇక్కడ జరిగే అత్యున్నత స్థాయి యూఎన్ జనరల్ అసెంబ్లీ సమావేశంలో భారత ప్రధాని ప్రసంగించనున్నారు.

# రేపిస్టులకు మరణశిక్ష.. 10 రోజుల్లో బిల్లు: మమతా బెనర్జీ

ఇయ్యాల్టి న్యూస్, వెస్ట్ బెంగాల్, ఆగస్టు 28: కోల్‌కతాలో వైద్యురాలి అత్యాచారం ఘటన నేపథ్యంలో పశ్చిమ బెంగాల్‌లో తీవ్ర ఉద్రక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో రేపిస్టులకు కఠినమైన శిక్షను విధించాలని సీఎం మమతా బెనర్జీ తెలిపారు. దీని కోసం వచ్చే వారం అసెంబ్లీ సమావేశాలను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఆ సమావేశాల్లో బిల్లును పాస్ చేస్తామని, రేపిస్టులకు మరణశిక్ష పడేలా ఆ



బిల్లును రూపొందిస్తున్నట్లు దీదీ తెలిపారు. ఆ బిల్లును గవర్నర్‌కు పంపిస్తామని, ఒకవేళ గవర్నర్ బిల్లును ఆమోదించకుంటే, అప్పుడు తాము రాజ్‌భవన్ ఎదుట ధర్నా చేయనున్నట్లు మమతా బెనర్జీ వెల్లడించారు. ఇలాంటి బిల్లును గవర్నర్ పాస్ చేయాల్సిందే అని, ఇలాంటి వాటి నుంచి తప్పించుకోలేరని ఆమె చెప్పారు. ట్రైనీ వైద్యురాలి రేప్, మర్డర్ కేసును .. ప్రస్తుతం సీబీఐ విచారిస్తున్నది. అయితే ఆ కేసును సీబీఐ టేకోవర్ చేసుకుని 16 రోజులు అవుతోందని, న్యాయం జరగలేదని మమతా బెనర్జీ ఆరోపించారు. తృణమూల్ పార్టీ స్టూడెంట్ వింగ్ వ్యవస్థాపక వేడుకలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ.. కేసును ఛేధించేందుకు అయిదు రోజుల సమయం అడిగానని,కానీ ఆ కేసును సీబీఐకి అప్పగించినట్లు చెప్పారు. న్యాయం కావాలని వాళ్లకు లేదని, కేసును జాప్యం చేయాలని చూస్తున్నారని, ఇప్పటికే 16 రోజులైందని, ఇక న్యాయం ఎక్కడ ఉందని ఆమె అడిగారు.

# వైద్యురాలి హత్యాచార ఘటనపై తొలిసారిగా స్పందించిన రాష్ట్రపతి

ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ ఆగస్టు 28: కోల్‌కతాలోని ఆర్‌జీ కర్ మెడికల్ హాస్పిటల్‌లో 31 ఏళ్ల వైద్యురాలిపై అత్యాచారం కేసుపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తొలిసారిగా స్పందించారు. పీటీఐ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో రాష్ట్రపతి మాట్లాడుతూ.. అదో భయానక ఘటన అని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఘటన తనను తీవ్రంగా కలచివేసిందన్నారు. మహిళలపై



జరుగుతున్న నేరాలకు ఇకనైనా అడ్డుకట్ట వేయాలన్నారు. సోదరీమణులు, కూతుళ్లు ఇలాంటి అఘాయిత్యాలకు గురికాకుండా కాపాడాలన్నారు. ఈ అఘాయిత్యాలను ఏ నాగరిక సమాజం అనుమతించదని పేర్కొన్నారు. కోల్‌కతాలో జరిగిన ఈ ఘటనకు వ్యతిరేకంగా విద్యార్థులు, వైద్యులు, పౌరులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. అయితే నేరస్థులు మాత్రం దర్జాగా ఉన్నారన్నారు. సమాజం నిజాయితీగా ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు.

# యూపీలో కొత్త సోషల్ మీడియా పాలసీ..

## ఆమోదం తెలిపిన క్యాబినెట్..!

ఇయ్యాల్టి న్యూస్, యూపీ, ఆగస్టు 28:ఫేస్‌బుక్, ఎక్స్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్‌తో సహా ఇతర ప్లాట్‌ఫామ్‌లలో కంటెంట్‌ను నియంత్రించాలనే లక్ష్యంతో కొత్త సోషల్ మీడియా విధివిధానానికి ఉత్తరప్రదేశ్ క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ పాలసీలో అభ్యంతరకరమైన సోషల్ మీడియా కంటెంట్‌ను పరిష్కరించడానికి మార్గదర్శకాలను రిలీజ్ చేసింది. ఈ కొత్త విధానం ప్రకారం.. దేశ వ్యతిరేక కంటెంట్‌ను పోస్ట్ చేయడం తీవ్రమైన నేరంగా పరిగణించింది.. ఇలాంటి



కంటెంట్ వల్ల మూడు సంవత్సరాల జైలు శిక్ష నుంచి జీవిత ఖైదు వరకు జరిమాన విధించే అవకాశం ఉంది. ఇంతకుముందు, ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై గోప్యతా ఉల్లంఘనలు, సైబర్ టెర్రరిజంతో వ్యవహరించే ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టంలోని సెక్షన్లు 66%E, 66%F కింద నమోదు చేసే వారు. ఇక, సోషల్ మీడియాలో అశ్లీలత లేదా పరువుకు నష్టం కలిగించే విషయాలను ప్రచారం చేయడం వల్ల క్రిమినల్ కేసు పెట్టే అవకాశం ఉందని ఈ పాలసీలో యూపీ సర్కార్ రూపొందించింది. అలాగే, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లను దుర్వినియోగం చేయడం వల్ల కలిగే నష్టాన్ని చట్టపరంగా ఎదుర్కొవాడానికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ సోషల్ మీడియా కొత్త పాలసీ విధానంలో.. ప్రకటనలను నిర్వహించడానికి ప్రభుత్వం '%ఎ%-ఫారమ్' అనే డిజిటల్ ఏజెన్సీని రూపొందించింది. ఇందులో వీడియోలు, ట్వీట్‌లు, పోస్ట్‌లు, రీల్‌లను ప్రదర్శించడానికి ఏజెన్సీ '%ఎ%-ఫారమ్' బాధ్యత వహిస్తుంది. అలాగే, సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో ఇన్‌ఫ్లుయెన్సర్‌లు, ఖాతా హోల్డర్‌లు, ఆపరేటర్‌లకు చెల్లింపు పరిమితులను కూడా నిర్దేశించింది. ఎక్స్, ఫేస్ బుక్, ఇన్ స్టాగ్రామ్ కోసం గరిష్టంగా నెలవారీ చెల్లింపు పరిమితులు వరుసగా రూ. 5 లక్షలు, రూ. 4 లక్షలు, రూ. 3 లక్షలకు సెట్ చేయగా.. యూట్యూబ్ లో వీడియోలు, షార్ట్‌లు, పాడ్‌క్యాస్ట్‌ల చెల్లింపు పరిమితులకు రూ. 8 లక్షలు, రూ. 7 లక్షలు, రూ. 6 లక్షలు, రూ. 4 లక్షలుగా విధించింది.

# ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

05

గురువారం 29 ఆగస్టు 2024


## చూసి ముర్వాలే

## పుష్ప 2 నుంచి కొత్త పోస్టర్ రిలీజ్.. పవర్ ఫుల్ గా అల్లు అర్జున్..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 28:అల్లు అర్జున్ %-% సుకుమార్ కాంబోలో వస్తున్న పుష్ప 2 సినిమా కోసం అభిమానులతో పాటు పాన్ ఇండియా ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే పుష్ప 2 నుంచి వచ్చిన గ్లింప్స్, సాంగ్స్ తో సినిమాపై కూడా అంచనాలు బాగానే ఉన్నాయి. ఆగస్టు లో రిలీజ్ అవ్వాల్సిన ఈ సినిమా షూటింగ్ ఇంకా అవ్వకపోవడంతో డిసెంబర్ కి వాయిదా పడిన సంగతి తెలిసిందే. డిసెంబర్ 6న పుష్ప 2 సినిమా గ్రాండ్ గా రిలీజ్ కానుంది. తాజాగా పుష్ప 2 సినిమా నుంచి అల్లు అర్జున్ కొత్త పోస్టర్ ని రిలీజ్ చేసారు. ఈ పోస్టర్ లో అల్లు అర్జున్ ఫేస్ పూర్తిగా కనిపించకుండా చెయ్యి పైకెత్తి నమస్తే పెట్టినట్టు ఉండగా కళ్ళల్లో పవర్ కనిపిస్తున్నట్టు ఉంది. పోస్టర్ పై పుష్ప రూలింగ్ మరో 100 రోజుల్లో చూడండి అని రాసుకొచ్చారు.




## సోషల్ మీడియాలో.. ఆండ్రియా జెరేమియా సొగసు చూడతరమా..!.

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 28: కోలీవుడ్ బ్యూటీ ఆండ్రియా జెరేమియా మల్టీ ట్యాలెంటెడ్. టాలీవుడ్ లోనూ అదృష్టం పరీక్షించుకుంది. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే ఈ బ్యూటీ లేటెస్ట్ క్లిక్స్ వైరల్ అవుతున్నాయ్...



## రెడ్ వైన్ బాటిల్ కాశ్మీర్ ఆపిల్ గోల్డెన్ ఏంజెల్ తానే అంటోన్న శ్రియ!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 28:రెండు దశాబ్దాల క్రితం ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన శ్రియా శరణ్ ఇప్పటికీ యంగ్ లుక్ మెంటైన్ చేస్తోంది. రీసెంట్ గా సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన ఫొటోస్ ఇవే..



## భారీ అందాలతో హీరోయిన్ బ్లాస్టింగ్ షో.. ఈ పిక్స్ చూస్తే అంతే!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 28:ఈ మధ్య కాలంలో టాలీవుడ్‌లోకి వచ్చిన హీరోయిన్ల సంఖ్య పెద్దదిగానే ఉంది. కానీ, అందులో చాలా అంటే చాలా తక్కువ మంది మాత్రమే ఆరంభంలోనే గుర్తింపును తెచ్చుకున్నారు. అలాంటి వారిలో దక్ష నాగర్కర్ ఒకరు. సోషల్ మీడియాలో యమా సందడి చేసే ఈ పిల్ల.. తాజాగా కొన్ని ఘాటు ఫొటోలను వదిలింది. అవి మీరే చూడండి!



## చిరంజీవి పూజా గదిలో ... నాన్న, మామ అల్లు రామలింగయ్య ఫోటోలు...



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 28:మెగాస్టార్ చిరంజీవి ఇంట్లో ప్రతి పండగని ఘనంగా, సాంప్రదాయంగా సెలబ్రేట్ చేసుకుంటారని తెలిసిందే. ఇటీవల కృష్ణష్టమి వేడుకలు కూడా చిరు ఇంట్లో గ్రాండ్ గా సెలబ్రేట్ చేసుకున్నారు. రామ్ చరణ్, ఉపాసన, క్లిన్ కారా, చిరు కుటుంబ సభ్యులు చిరు ఇంట్లోని పూజ మందిరంలో కృష్ణుడికి పూజలు చేసారు. అయితే ఈ పూజకు సంబంధించిన పలు ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. అయితే ఈ ఫొటోల్లో ఓ ఆసక్తికర విషయం బయటపడింది. చిరంజీవి ఇంట్లో ఉన్న పూజా మందిరంలో దేవుడి ఫొటోలతో పాటు చిరంజీవి నాన్న వెంకట్రావు ఫొటో, చిరంజీవి మామయ్య అల్లు రామలింగయ్య ఫోటో కూడా పెట్టుకున్నారు. దేవుళ్లతో పాటు వాళ్ళని కూడా దేవుళ్ళుగా భావిస్తూ పూజా మందిరంలో వారి ఫోటోలను పెట్టి పూజలు నిర్వహించడం గమనార్హం. దీంతో చిరంజీవి పూజా మందిరం ఫోటోలు ఇప్పుడు వైరల్ గా మారాయి. అయితే ఇటీవల అల్లు అర్జున్ - మెగా ఫ్యామిలీ మధ్య ఇష్యూ ఇంకా సోషల్ మీడియాలో నడుస్తూనే ఉంది. అల్లు అర్జున్ పై మెగా ఫ్యాన్స్, మెగా ఫ్యామిలీపై అల్లు అర్జున్ ఫ్యాన్స్ సోషల్ మీడియాలో విమర్శలు చేస్తూనే ఉన్నారు. ఇలాంటి సమయంలో చిరంజీవి పూజా మందిరంలో నాన్నతో పాటు మామయ్య అల్లు రామలింగయ్య ఫోటో కూడా పెట్టి చిరు పూజలు నిర్వహిస్తుండటంతో మరోసారి మెగాస్టార్ చిరంజీవిని అభిమానులు, నెటిజన్లు అభినందిస్తున్నారు.



## బ్లాక్ లేదర్ టాప్‌లో దిశా పటానీ హాట్‌షో మతిపోతుందంటున్న నెటిజన్స్

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 28:బాలీవుడ్ హాట్ బ్యూటీ దిశా పటానీ గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. గ్లామర్ షోకు ఏమాత్రం వెనకడుగు వేయలేదు ఈ భామ. తరచూ నెట్టింట తన గ్లామరస్ ఫోటోలు షేర్ చేసి హీట్ పెంచుతుంది. తాజాగా మరోసారి తన అందాల ప్రదర్శించింది. బ్లాక్ లేదర్ డ్రెస్‌లో ఈ భామ హాట్ షో చేసింది. ప్రస్తుతం ఆమె ఫోటోలు వైరల్ అవుతున్నాయి. కాగా మొదట దిశా పటానీ తెలుగులో సినీ కెరీర్ మొదలు పెట్టింది. వరుణ్ తేజ్ లోఫర్ సినిమాలో హీరోయిన్‌గా నటించింది.

## దేవర మూడో పాటపై లిరిసిస్ట్ ట్వీట్.. ఈ సాంగ్ వేరే లెవల్.. ఎన్టీఆర్ స్టెప్స్.



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 28:కొరటాల శివ దర్శకత్వంలో ఎన్టీఆర్ %-% జాన్వీ కపూర్ జంటగా తెరకెక్కుతున్న దేవర సినిమా కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. రెండు పార్టులుగా తెరకెక్కుతున్న దేవర నుంచి మొదటి పార్ట్ సెప్టెంబర్ 27న రిలీజ్ కానుంది. ఇప్పటికే రిలీజ్ చేసిన గ్లింప్స్, రెండు సాంగ్స్ తో సినిమాపై అంచనాలు భారీగా పెరిగాయి. త్వరలో మూడో సాంగ్ కూడా రిలీజ్ కానుందని వార్తలు వస్తున్నాయి.దేవర సాంగ్స్ లిరిసిస్ట్ రామజోగయ్య శాస్త్రి తాజాగా తన ట్విట్టర్లో దేవర మూడో సాంగ్ పై ట్వీట్ చేసారు. రామజోగయ్య శాస్త్రి తన ట్వీట్ లో.. మూడో పాట.. పాటకు మించిన ఆట.. కన్నుల పండగ. ఒక ఆట ఆడుకున్నాడట తారకరాముడు. ఎప్పుడని అడక్కండి. ఎప్పుడొచ్చినా భీభత్సమే పక్కా. ఈ ఆల్బమ్ వేరే లెవెల్ అంతే అని రాసుకొచ్చారు. దీంతో ఈ మూడో పాటలో ఎన్టీఆర్ అదిరిపోయే స్టెప్స్ వేయనున్నట్టు, ఈ సాంగ్ ఓ రేంజ్ లో ఉండబోతున్నట్టు తెలుస్తుంది. సెప్టెంబర్ మొదటివారంలో ఈ సాంగ్ ని విడుదల చేయనున్నట్టు తెలుస్తుంది. దీంతో ఈసారి దేవర పాట తో పాటు ఎన్టీఆర్ స్టెప్స్ కోసం ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు. ఇటీవలే దేవర నుంచి ఓ పోస్టర్ రిలీజ్ చేసి ఇందులో ఎన్టీఆర్ డ్యూయల్ రోల్ అని హింట్ ఇచ్చారు మూవీ యూనిట్.


PUBLISHED AND PRINTED BUY K.RAKESH. ON BEHALF OF RRR MEDIA ..Editor : **RR RATHNA**, Address.Patel Nagar Chowrastha, Amberpet, Hyderabad,Telangana - 500013.
**RNI NO. T/TG/2024/ 1093** ..Mobile No : 7013794396, 9949152838 ,Website : www.eyyaltynews.comEMAIL ..ramannews9@gmail.com.